For Scrolling/Breaking
Media Release
Date-21-08-2018

*మరింత సమర్ధవంతంగా ఇజెహెచ్ఎస్*

*ఉద్యోగుల సంఘాలకు మంత్రి లక్ష్మారెడ్డి హామీ*

*సచివాలయంలో మంత్రిని కలిసిన ఉద్యోగ సంఘాల ప్రతినిధులు*

హైదరాబాద్ః
ఉద్యోగ సంఘాల హెల్త్ స్కీంని మరింత సమర్ధవంతంగా నిర్వహించేందుకు అవసరమైన అన్ని చర్యలు తీసుకుంటామని వైద్య ఆరోగ్య కుటుంబ సంక్షేమశాఖ మంత్రి డాక్టర్ సి లక్ష్మారెడ్డి ఉద్యోగ సంఘాల నేతలకు హామీ ఇచ్చారు. ఎప్పటికప్పుడు సమీక్షిస్తూ సమస్యలు ఉంటే పరిష్కరించాలని నిర్ణయించారు. టిజిఓ సంఘం వ్యవస్థాపకులు, ఆ సంఘం గౌరవాధ్యక్షుడు, ఎమ్మెల్యే వి. శ్రీనివాసగౌడ్ నేతృత్వంలో పలు ఉద్యోగ సంఘాల నేత లు మంత్రిని సచివాలయంలో మంగళవారం కలిశారు.

ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, దేశంలో ఎక్కడా లేని విధంగా తెలంగాణ ప్రభుత్వం ఉద్యోగుల కోసం ప్ర త్యేకంగా ఇహెచ్ఎస్ స్కీంని, జర్నలిస్టుల కోసం జెహెచ్ఎస్ స్కీంని ప్రారంభించిందన్నారు. ఉచితంగా ఓపీ సేవలు, రోగ నిర్ధారణ పరీక్షలు నిర్వహించడంతోపాటు మందులు కూడా ఉచితంగా అందిస్తున్నట్లు తెలిపారు. సాధారణ వైద్యశాలల్లో కాకుండా వెల్ నెస్ సెంటర్లను ఏర్పాటు చేసి అందులో వైద్య సేవలు అందిస్తున్న విషయం తెలిసిందే. అయితే అక్కడక్కడా కొన్ని దవాఖానాల్లో వైద్య సేవలు అందించడం లేదన్న ఆరోపణలు వ స్తున్నాయని అలాంటి సమస్యలు తమ దృష్టికి తెస్తే పరిష్కరిస్తామన్నారు. ఇజెహెచ్ఎస్ స్కీంలో దవాఖానాలకు ఈ ఏడాది జూన్, జులై వరుకు బకాయిలు చెల్లించినట్లు మంత్రి తెలిపారు. ఉద్యోగులు సైతం ఇహెచ్ఎస్ స్కీంని దుర్వినియోగం చేయవద్దని సూచించారు. కొందరు అలా చేసినట్లు తమ దృష్టికి వచ్చినట్లు తెలిపారు. వైద్యం చేయడానికి నిరాకరించిన వైద్యశాలలపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఉద్యోగ సంఘాలతో, ప్రైవేట్ దవాఖానాల యాజమాన్యాలతో విడివిడిగా సమావేశాలు ఏర్పాటు చేసి, ఆయా సమస్యలను పరిష్కరిస్తామని మంత్రి ఆ ఉద్యోగ సంఘాల ప్రతినిధులకు హామీ ఇచ్చారు.

ఈ సమావేశంలో మంత్రి లక్ష్మారెడ్డితోపాటు వైద్య ఆరోగ్యశాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ శాంతికుమారి, ఆరోగ్యశ్రీ సిఇఓ మాణిక్క రాజ్, టిజిఓ సంఘం అధ్యక్షురాలు మమత, ఎ సత్యనారాయణ, ఎంబి కృష్ణయాదవ్, డిగ్రీ, జూనియర్ కాలేజీల లెక్చరర్ల సంఘం ప్రతినిధులు గండూరి వెంకటేశ్వర్లు, రాజ్‌కుమార్ గుప్త, ఎ.వెంకటేశ్వర్లు, ల క్ష్మీనారాయణ, విద్యాసాగర్ తదితరులు ఉన్నారు.